సబ్ మార్కెట్ యార్డును ఆధునీకరిస్తాం

పరిశీలిస్తున్న నర్సంపేట ఏఎంసీ చైర్మన్ శ్రీను, అధికారులు

ఖానాపురం, అక్టోబర్ 5 : ఖానాపురం సబ్ మార్కెట్ యార్డును ఆధునీకరిస్తామని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీను, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డును శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ పాకాల ఆయకట్టు రైతులకు ఉపయోగపడేలా మండల కేంద్రంలో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డులో సౌకర్యాలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి గోదాము వరకు, గోదాముల చుట్టూ సీసీ రోడ్లు, దెబ్బతిన్న గోదాముల మరమ్మతు, రైతులు ధాన్యం ఆరబోసుకునే గద్దెల మరమ్మతు, లైటింగ్, వే బ్రిడ్జి మరమ్మతుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ నాటికి పనులను పూర్తిచేస్తామని చెప్పారు. మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్, ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ముస్తఫా, విద్యాసాగర్ పాల్గొన్నారు.

రావణాసుర వధ పనులు ప్రారంభం

పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కుమారస్వామి

కాశీబుగ్గ, అక్టోబర్ 5: నగరంలోని కొత్తవాడ తోట మైదానంలో శ్రీ భద్రకాళీ సద్దుల బతుకమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈమేరకు 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి శనివారం రావణాసుర వధ పనులను ప్రారంభించారు. అధ్యక్షుడు శిరబోయిన రాజు, ప్రధాన కార్యదర్శులు కొక్కుల సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నీలం రాజ్‌కిషోర్, గుల్లపెల్లి అరుణ్, బొల్లు సతీష్, నంబి మురళి, పాపారాల రాము, శిరబోయిన శంకర్, శ్రీను పాల్గొన్నారు. కాగా, పోచమ్మమైదాన్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల పెరుగుదల నిర్ధారణ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో విద్య, మెడికల్ ఆఫీసర్ భరత్‌కుమార్, సూపర్‌వైజర్లు జన్ను కొర్నేల్, పద్మావతి, విజయ, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

ముగిసిన డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన

గిర్మాజీపేట, అక్టోబర్ 5: డీఎస్సీ–2024 అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ శనివారం ముగిసినట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. శనివారం జిల్లా విద్యా శిక్షణా కళాశాలలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆమె డీఈవో జ్ఞానేశ్వర్‌తో కలిసి సందర్శించారు. డీఈవో వివరాలు వెల్లడించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 301 పోస్టులకు ఎస్‌జీటీ విభాగంలో 1:3 నిష్పత్తిలో 435 మంది అభ్యర్థులకు 404 మంది హాజరుకాగా, అందులో 383 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆన్‌లైన్ అప్‌డేట్ కన్ఫామ్ అయిందని, 21 మంది అభ్యర్థుల వెరిఫికేషన్ కన్ఫామ్ కాలేదన్నారు. ఉర్దూ విభాగంలో 15 మంది అభ్యర్థులకు 15 మంది హాజరుకాగా వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కన్ఫామ్ అయిందని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ విభాగాల్లో 370 మంది అభ్యర్థులకు 319 మంది హాజరైనట్లు తెలిపారు. కాగా ఎస్జీటీ, ఎస్ఏ కలిపి మొత్తం 720 మంది ధ్రువపత్రాల పరిశీలనకు 720 అభ్యర్థులకు సమాచారం అందించగా 640 మంది వచ్చారని, 80 మంది గైర్హాజరైనట్లు వివరించారు. అందులో 520 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆన్‌లైన్ అప్‌డేట్ పూర్తయిందని, 120 మంది వెరిఫికేషన్ కన్ఫామ్ కాలేదని డీఈవో చెప్పారు.

కలెక్టరేట్‌లో వెంకటస్వామి జయంతి

ఖిలావరంగల్: వరంగల్ కలెక్టరేట్‌లో శనివారం కేంద్ర మంత్రి మాజీ గడ్డం వెంకటస్వామి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కలెక్టర్ సత్యశారద పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, సూపరింటెండెంట్ మంజుల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

SHUTTERS FOR SALE
★ హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర|| సెల్: 8686778662.
NTW-326423

DASARA OFFER
★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

HOUSE FOR SALE

★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Samrt Point కి సమీపంలో North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8985947319.
NTW-000

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నర్సంపేట: పూజలు చేస్తున్న కౌన్సిలర్ పద్మా ప్రసాద్

నెక్కొండ: శ్రీరామలింగేశ్వరాలయంలో అమ్మవారికి పూజలు

కాశీబుగ్గ: చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

మూడో రోజు అన్నపూర్ణాదేవీ అలంకరణ

- కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రోత్సవాలు
- అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తుల పూజలు

నమస్తే, నెట్‌వర్క్: దుర్గామాత నవరాత్రోత్సవాల్లో మండపాల్లో ప్రతిష్టించిన అమ్మవారికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. మూడోరోజైన శనివారం నర్సంపేట పట్టణం పదో వార్డులో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్ పూజలు చేశారు. ఖానాపురం మండలం కొత్తూరు దుర్గమ్మ గుడిలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. జాటోత్ బాలునాయక్, నాగమ్మ దంపతులతోపాటు రాజేంద్రప్రసాద్, రాధిక, రాజునాయక్, ఝాన్సీ, విజయ, తిరుపతి, హచ్చి, రాజ్యా భద్రమ్మ పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంతోపాటు ఇల్లందలో అమ్మవారిని వేద పండితులు శనివారం దుర్గాదేవిగా అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై పూజలు చేశారు. నల్లబెల్లి మండలం నారక్కపేటలో అమ్మవారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూజలు చేశారు. అర్వయ్యపల్లిలో కొత్తగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. మాలోత్ రమేశ్, ప్రతాప్‌సింగ్, చార్ల శివారెడ్డి, వైనాల అశోక్ పాల్గొన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ అర్చకుడు బీవీఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో పండితులు బూరుగుపల్లి శ్రావణ్‌శాస్త్రి, అనుముల గోపాలకృష్ణమూర్తి నిత్యపూజలు చేశారు. న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మానస దంపతులు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహదాతలు మార్త రాజు–రజిత దంపతులు, మాలధారులు దుగ్యాల అఖిల్, ఆదిత్య, గుండం ప్రశాంత్, శ్రీరామలింగేశ్వరస్వామి పాల్గొన్నారు. నెక్కొండ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ పూజలు చేశారు. వరంగల్ నగరంలోని 19వ డివిజన్ నర్సంపేట్ రోడ్డులో ఉన్న కనకదుర్గామాత ఆలయంలో అమ్మవారు గాయత్రీ మాత అలంకరణలో భక్తులకు ధర్మనమిచ్చారు. ఆలయంలో చండీహోమం నిర్వహించారు. మీసాల ప్రకాశ్, సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వర్య సురేష్‌కుమార్, కొప్పుల సరోజన, పప్పు వేణు, కొంకా వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్, గూడ శారద పాల్గొన్నారు.

నల్లబెల్లి: నారక్కపేటలో దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం: కొత్తూరులో దుర్గాదేవి పూజలో భక్తులు

వర్ధన్నపేట: దుర్గాదేవి వద్ద మహిళల పూజలు

దొరవారి తిమ్మాపురాన్ని సందర్శించిన ఆర్డీవో

గూడూరు, అక్టోబర్ 5 : మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురాన్ని ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ శ్వేత శనివారం సందర్శించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడానికి ఉన్న సౌకర్యాలను పరిశీలించేందుకు ఆర్డీవోతో కలిసి రెవెన్యూ అధికారులు వెళ్లారు. ఆర్డీవోకు గ్రామస్తులు తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో 28 కుటుంబాలు, 120 మందికి పైగా జనాభా ఉన్నారని తెలిపారు. తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాన్ని పునర్నిర్మించాలని కోరారు. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆర్డీవో ట్రాక్టర్‌లో వాగులు, వంకలు దాటుకుంటూ వెళ్లడం విశేషం.

శరీర దానం సామాజిక బాధ్యతగా భావించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 5: శరీర దానం సామాజిక బాధ్యతగా భావించాలని తెలంగాణ నేత్ర అవయవదాన అసోసియేషన్ వరంగల్ జిల్లా బాధ్యులు అన్నారు. ఇటీవల ఉప్పరపల్లి కి చెందిన కొన్‌రెడ్డి అయిల్‌రెడ్డి మరణించగా పార్థివ దేహాన్ని నర్సంపేటలోని నూతన మెడికల్ కళాశాలకు అప్పగించారు. శనివారం వారి దశదినకర్మ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ అయిల్‌రెడ్డి కుటుంబ సభ్యులను సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శరీరదానాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు. బంధుమిత్రులు, సోదరులు రాఘవరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ అధికారుల తనిఖీలు

ఖానాపురం, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని శ్రీనివాస, రాగంపేటలోని శివసాయి, విజయలక్ష్మీ రైస్‌మిల్లులలో శనివారం ఎఫ్‌సీఐ జిల్లా మేనేజర్ రవీంద్ర, స్టేట్ టీం సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. వారు ఎఫ్‌సీఐ ధాన్యం నిల్వలను పరిశీలించారు. విజయలక్ష్మీ రైస్ మిల్లులోని ధాన్యంలో నూక శాతం ఎక్కువ రావడంతో కొద్ది మేర స్టాక్‌లో తేడా ఉందని అధికారులు తెలిపారు. స్టాక్‌లో తేడాలు రాకుండా చూసుకోవాలన్నారు. తనిఖీల్లో డీటీ (సివిల్‌సప్లై) సంధ్యారాణి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పథకాల అమలుకే డిజిటల్ కార్డులు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


కృష్ణానగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

సంగెం/గీసుగొండ, అక్టోబర్ 5: సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద సంగెం మండలం కృష్ణానగర్‌లో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను శనివారం పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 'వన్ స్టేట్ – వన్ కార్డు' నినాదంతో చేపట్టిన బహుళ ప్రయోజన కార్డులను ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి వేదవతి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, మాజీ జడ్పీటీసీ గుగులోత్ వీరమ్మ పాల్గొన్నారు. ఎల్గూర్‌చెరువులో ఎమ్మెల్యే అధికారులతో కలిసి చేపపిల్లలను వదిలారు. కాగా, గీసుగొండ మండలం కోనాయిమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొంతఖర్చులతో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా కుట్టించిన యూనిఫామ్‌ను పంపిణీ చేశారు. కళాశాలలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ప్రిన్సిపాల్ అశోక్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు చాడా కొమురారెడ్డి, వీరగోని రాజుకుమార్ పాల్గొన్నారు. కాగా, సంగెం మండల కేంద్రంలో కోడూరి సదయ్య, వెంకటేశ్వర్లు, సంపత్, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రేవూరి పరామర్శించారు. నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేశ్, పులి సాంబయ్య, మెట్టుపెల్లి రమేశ్ ఉన్నారు.

ఏకలవ్య శిలాఫలకం ధ్వంసం

గూడూరు, అక్టోబర్ 5 : మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య పాఠశాల శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ పాఠశాల నిర్మాణానికి భూమి స్థానికంగా కొందరు గిరిజన రైతుల ఆధీనంలో ఉండేది. గిరిజన రైతులు తమ భూమిలో ఏకలవ్య పాఠశాలను నిర్మించొద్దని గతంలో ఆందోళన చేయడమే కాకుండా కోర్టును సైతం ఆశ్రయించారు. ఈ క్రమంలో శిలాఫలకం ధ్వంసమవడం పాఠశాల నిర్మాణం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డు కూడా ధ్వంసమవడం చర్చనీయాంశంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశాలకు శంకుస్థాపన జరిగిన విషయం తెలిసిందే.

రిటైర్డు ఎంఈవో మృతి

కరీమాబాద్, అక్టోబర్ 5: నగరంలోని 41వ డివిజన్ శంభునిపేటలోని శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్న రిటైర్డ్ ఎంఈవో రాధాకృష్ణ(75) శనివారం అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు పలువురు రిటైర్డు ఎంఈవో రాధాకృష్ణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కార్పొరేటర్ పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, కర్నె రవీందర్ ఉన్నారు.

బైక్ ఢీ.. మహిళకు గాయాలు

ఖిలావరంగల్, అక్టోబర్ 5: బైక్ ఢీకొట్టి ఓ మహిళకు గాయాలైన ఘటన శనివారం లేబర్‌కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశాయిపేటకు చెందిన జన్ను పుష్ప లేబర్‌కాలనీలోని బాప్టిస్ట్ చర్చి వద్ద రోడ్డు దాటుతుండగా బైక్‌పై ఓ వ్యక్తి వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్రంగా గాయపడగా స్థానికులు ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతోంది. ఆమె కుమారుడు అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం రెండు గ్రామాల్లో సర్వే

గీసుగొండ, అక్టోబర్ 5: మండలంలోని మనుగొండ, గీసుగొండ గ్రామాల రెవెన్యూ శివారు భూముల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం శనివారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. మనుగొండ గ్రామాల్లో 78 మంది, బొడ్డుచింతలపల్లిలో 38 మంది రైతుల భూముల్లో సర్వే పూర్తి చేసినట్లు తహసీల్దార్ రియాజుద్దీన్ తెలిపారు. మండలంలో 1, 3 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి సర్వే చేసినట్లు పేర్కొన్నారు. రైతులు కొందరు నష్ట పరిహారం తీసుకున్నారని, మిగతా వారికి కూడా వారి ఖాతాలో జమ అవుతుందని చెప్పారు.

రామనుకుంట తండాలో కార్డన్ సెర్చ్

చెన్నారావుపేట, అక్టోబర్ 5: మండలంలోని రామనుకుంట తండాలో పోలీసులు శనివారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించి, 30లీటర్ల గుడుంబా, 1100 లీటర్ల జగ్గరీ వాష్, 3 బ్యాగ్‌ల చక్కెర, 10 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఏసీపీ కిరణ్‌కుమార్, ఎస్సై రాజేశ్‌రెడ్డి, అరుణకుమార్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

దుస్తులను పంపిణీ చేస్తున్న మాచర్ల అనిల్–సంధ్య దంపతులు

గీసుగొండ, అక్టోబర్ 5: మండలంలోని మచ్చాపురం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ కార్మికులకు రెండు జతల దుస్తులను గ్రామానికి చెందిన మాచర్ల అనిల్–సంధ్య దంపతులు సొంత ఖర్చులతో కుట్టించి శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. గ్రామస్తులు మంద రమేశ్, రాజలింగం, భాస్కర్, వీరభద్రయ్య, ప్రవీణ్ సురేశ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పాలసీలో ఆర్చరీని చేర్చాలి

గీసుగొండ, అక్టోబర్ 5: ఆర్చరీని ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీలో చేర్చకపోవటం ఆదివాసీలను అవమానించడమేనని ఆదివాసీ తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలను మోసం చేస్తోందన్నారు. ఆదివాసీల డీఎన్ఏలో ఆర్చరీ ఒక భాగమని, ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంటే మంత్రి వర్గంలో ఉన్న సీతక్క ఆదివాసీ అయినప్పటికీ స్పందించకపోవడం బాధాకరమన్నారు.

అంబర్, గుట్కా ప్యాకెట్లు పట్టివేత

దుగ్గొండి, అక్టోబర్ 5: టాస్క్‌ఫోర్స్ దాడిలో రూ.16,100 వేల విలువైన అంబర్, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ ఎ.మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర కిరాణా షాపులో తనిఖీ చేయగా అంబర్, గుట్కా ప్యాకెట్లు గుర్తించి సీజ్ చేశారు. కిరాణా షాపు యజమాని వేంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోంటామని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎల్.పవన్‌కుమార్, దుగ్గొండి ఎస్సై నీలోజు వేంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ముసలమ్మకుంట గోదాంల పరిశీలన


గోదాంలను పరిశీలిస్తున్న జేడీఎం శ్రీనివాస్

కాశీబుగ్గ, అక్టోబర్ 5: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన ముసలమ్మకుంటలో నిర్మించిన గోదాంలను మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. పండ్ల మార్కెట్ వ్యాపారుల కోసం మామిడి సీజన్‌లో క్రయవిక్రయాలు చేసేందుకు ముసలమ్మకుంటలోని గోదాంలను పరిశీలించారు. చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డితోపాటు పండ్ల వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు, కావాల్సిన మౌలిక సదుపాల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ప్రధాన కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యదర్శి నిర్మల, గ్రేడ్–2 కార్యదర్శులు శ్రీరామోజు రాము, ధన్నపునేని అంజిత్‌రావు పాల్గొన్నారు.

కారులో నగదు అపహరణ

ఖిలావరంగల్, అక్టోబర్ 5: కారులో పెట్టిన నగదు అపహరణకు గురైన ఘటన శనివారం మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. సుబేదారి భీంనగర్‌కు చెందిన శ్రీనివాస్ వరంగల్‌లోని సంరక్షణ దవాఖానలో వైద్యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన కారులో ఈ నెల 1వ తేదీన రూ.54వేలు నగదు పెట్టాడు. కాశీబుగ్గకు చెందిన డ్రైవర్ శరత్‌కుమార్ కారును దవాఖాన సెల్లార్‌లో పార్కింగ్ చేసి వెళ్లిపోయాడు. విధులు మిగించుకొని ఇంటికి వెళ్లేందుకు సెల్లార్‌లోకి వెళ్లగా అక్కడ కారు పాక్షికంగా ధ్వంసమై ఉండగా అనుమానం వచ్చి కారులో డోర్ ఓపెన్ చేసి చూస్తే డబ్బులు కనబడలేదు. దీంతో బాధితుడు డ్రైవర్ మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా మిల్స్‌కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గన్నారంలో డిజిటల్ కార్డు సర్వే

రాయపర్తి, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియలో మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద గన్నారంలో చేస్తున్న సర్వేను శనివారం జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో శ్రీ రాంరెడ్డి ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వేలో సేకరించాల్సిన సమాచారం, నమోదు చేసుకునే విధానాలపై అవగాహన కల్పించారు. మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మహ్మద్ కమాలొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు బెట్టపల్లి రాకేశ్‌కుమార్, కరుణశ్రీ, నల్లతీగల సంతోష్‌కుమార్, చల్లా అజిత్‌రెడ్డి, పవన్‌సాగర్, బిర్రు రాధిక పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు


కరీమాబాద్: బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కరీమాబాద్/ దుగ్గొండి/ పర్వతగిరి, అక్టోబర్ 5 : ఎస్ఆర్ఆర్ తోటలోని కివీ పాఠశాలలో ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ ఘనంగా వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు బతుకమ్మను పేర్చి కలిసి ఆడి పాడారు. ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకే ఏటా పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. దుగ్గొండి తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయ ఆవరణల్లో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎమ్మార్వో రవిచంద్రరెడ్డి, ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్, మహిళా సమాఖ్య, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఎంపీడీవో కార్యాలయం ముందు బతుకమ్మ పాటలకు ఆడారు. పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు బతుకమ్మలతో వచ్చి పాడుతూ ఆడారు.

హేచరీస్‌ను పరిశీలించిన అధికారులు

చెరువులోని నీటి శాంపిల్ల సేకరణ


అధికారుల బృందానికి సమస్యలను వివరిస్తున్న రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు

రాయపర్తి, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని తాగునీటి చెరువును కోళ్ల వ్యర్థాలతో కలుషితం చేస్తున్న సత్యనారాయణస్వామి హేచరీస్‌తోపాటు చెరువును పలు విభాగాల అధికారుల బృందం శనివారం పరిశీలించింది. తాగునీటి చెరువును ఎనిమిదేళ్లుగా మురుగుకూపంగా మారుస్తున్న ఈ హేచరీస్‌ను మూసివేయాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు నెల రోజులుగా ఉద్యమిస్తున్నారు. ఈ చెరువును పరిరక్షించాలని గత నెల 30న కలెక్టర్ సత్యశారదాదేవికి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ సారథ్యంలో ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఎస్ఆర్ఎస్పీ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు కిరణ్‌కుమార్, శ్రీనివాస్, ఏఈలు అనూష, బాలదాసు, మల్సూర్‌నాయక్, నందకిశోర్, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ సుభాష్‌నాయక్‌తో కూడిన బృందం హేచరీస్ యజమాని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సమక్షంలో కోళ్ల పరిశ్రమను పరిశీలించారు. చనిపోయిన కోళ్లను దగ్ధం చేసే చిమ్నీల వద్ద ఏర్పాట్లు సరిగా లేవని, కోళ్ల పరిశ్రమలో నిత్యం విడుదలవుతున్న వ్యర్థాలు, కోడి పెంటలను నిల్వ చేసుకునే వ్యవస్థ లేదని అధికారులు నివేదికల్లో పొందుపరుచుకున్నారు. కోళ్ల పరిశ్రమ యాజమాన్యం వ్యర్థాల తరలింపునకు వరద కాల్వలను ఉపయోగించుకొని, తాగునీటి చెరువును కలుషితం చేస్తోందని రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు అధికారులకు వివరించారు. అధికారులు చెరువును పరిశీలించి చెరువు జలాల శాంపిల్స్ తీసుకెళ్లారు. గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

కాశీబుగ్గ, అక్టోబర్ 5: పరిశ్రమల అభివృద్ధికి కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) చర్యలు చేపట్టనున్నట్లు కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం కుడా పరిధిలోని కొత్తపేట ప్రాంతంలోని ఇండస్ట్రియల్ జోన్‌లో డెవలప్‌మెంట్ కోసం అనుమతుల జారీ కోసం వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి అందుకు గల అవకాశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీపీఓ అజిత్‌రెడ్డి, ఏపీఓ రామ రవీందర్, జేపీఓ శంకర్ పాల్గొన్నారు.


ఇండస్ట్రియల్ జోన్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

ఉర్సు రంగలీలా మైదానాన్ని పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

రంగలీలా మైదానం పరిశీలన

కరీమాబాద్, అక్టోబర్ 5: ఉర్సు రంగలీల మైదానంలో జరగనున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో బందోబస్తు ఏర్పాట్లపై శనివారం వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, పోలీస్ అధికారులు మైదానాన్ని పరిశీలించారు. ఈమేరకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు వారికి పలు విషయాలను వివరించారు. ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్టు అధ్యక్షుడు వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్, పొగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బజ్జూరి వాసు, పూదరి అజయ్, బత్తిని అఖిల్, నాగపురి అశోక్, బొల్లం రాజు, సహాయ కార్యదర్శులు నాగపురి మహేశ్, నరిగె శ్రీను, వడ్నాల శ్రీను, కార్యవర్గ సభ్యులు పొగాకు చిరంజీవి, గట్టు రమేశ్, పార్వతి కృష్ణంరాజు, బైరి వంశీ, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, బోరిగం నాగరాజు, శ్రీ రాముల చరణ్, గట్టు బాలసాయి, జయ మహేశ్ పాల్గొన్నారు.

తూర్పుకోటలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

ఖిలావరంగల్: ఖిలావరంగల్ తూర్పుకోటలోని సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ప్రారంభించింది. మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా లైటింగ్, తాగునీరు తదితర ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు బోగి సురేష్, బెడిద వీరన్న, బంగారి శ్రీను, గన్నారపు రమేశ్, చుంచు జగదీశ్, అర్సం రాంబాబు, బొలుగొడ్డు శ్రీనివాస్, మహేశ్, ధర్మరాజు పాల్గొన్నారు.